

సమర్పించు
రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్
శ్రీ
పదహారేళ్ళ వయసు
ఈస్ట్‌మన్ కలర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాతలు: అంగర సత్యం, బుద్దే రామారావు, అంగర లక్ష్మణ రావు

సాంకేతిక నిపుణులు :

సమర్పణ	:	రామిశెట్టి నళినీ రంజనరావు
కథ	:	భారతి రాజా
మాటలు	:	సత్యానంద్
పాటలు	:	వేటూరి సుందరరామమూర్తి
సంగీతం	:	చక్రవర్తి
నేపథ్యగానం	:	యస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
	:	యస్. జానకి
సాంగ్ రికార్డింగ్	:	పి. కోటేశ్వరరావు, జెమిని
రీ-రికార్డింగ్	:	యస్. పి. రామనాథన్, ప్రసాద్
మేకప్	:	రమేష్, సురేష్, నాగేశ్వరరావు, నారాయణ
దుస్తులు	:	యమ్. కృష్ణ
నృత్యం	:	సలీమ్
కళ	:	తోట హేమచందర్
ప్రాసెసింగ్ మరియు ప్రింటింగ్	:	ప్రసాద్ కలర్ లేబొరేటరీ
ప్రొడక్షన్ మేనేజర్స్	:	సి. రామచంద్రరావు, జి. మల్లికార్జునరావు
ఎడిటింగ్	:	డి. వెంకటరత్నం
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ	:	కె. యస్. ప్రకాష్
అడ్వర్టయిజింగ్ కన్సల్టెంట్స్	:	తారకరామ అడ్వర్టయిజర్స్

కథా సంగ్రహం

అది ఒక గ్రామం. ఆ గ్రామంలో అప్పుడే యవ్వనదశలో అడుగుపెడుతున్న అందాల మొలక పేరు మల్లి. పేరుకు తగినట్టుగానే మల్లి మల్లెమొగ్గంత అందగత్తె. పదోతరగతివరకు చదివిన మల్లి అంటె అందరికీ కొండంత అభిమానం.

అభిమానించేవారిలో ఆరాధించేవాడు కుంటాడు. కుంటాడికి నా అనే దిక్కు లేదు. ఎవరేపని చెప్పినా చేసుకుపోతూ, వారిచ్చిన కలో, గంజో తాగుతూ కాలం గడుపుతుంటాడు.

మల్లి తల్లి గంగమ్మ - గంగమ్మ చిన్న కిరాణా కొట్టు నడుపుతుంటూ కూతుర్ని చదివించుకుంటున్న అభిమానవతి.

ఆ పల్లెటూరికి పశువుల డాక్టరుగా వచ్చాడు రాజా.

మల్లి అందానికి రాజా ఆకర్షితుడయ్యాడు, వయసు మనిషిలో రకరకాల పరిణామాలను తీసుకొస్తుంది. మంచి, చెడూ అనే దారుల కూడలియవ్వన దశ. ఆ దశకి రూపమే "పదహారేళ్ళ వయసు". ఈ కూడలి నుంచి ఎవరేవైపుకి ప్రయాణిస్తారన్నది పరిస్థితుల ప్రభావంపై ఆధారపడి వుంటుంది.

చదువుకుంటూ నాగరికత మీద మోజుతో, పట్నవాసం మీద కోర్కెతో వూహాలోకంలో తేలిపోయే మల్లికి డాక్టర్ రాజా కన్నుల పండుగయ్యాడు.

కన్నెపిల్ల కలలు కనడం సహజం కన్న కలలు కలవర పెట్టినంత కాలం తీపిగానే వుంటాయి. మరి మల్లి కలలు ......?

మనిషిపై వయసు ప్రభావం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుంది. ఆ పరిణామాల ప్రతిరూపమే "పదహారేళ్ళ వయసు."

పాట నెం. 1

రచన : వేటూరి

పాడినవారు : యస్ జానకి

పల్లవి : సిరిమల్లె పువ్వా - సిరిమల్లె పువ్వా
చిన్నారి చిలకమ్మా...!
నా వాడు ఎవరే...? నా తోడు ఎవరే
ఎన్నాళ్ళకొస్తాడే...?

చరణం : తెల్లారబోతుంటే నా కల్లోకి వస్తాడే
కళ్ళారా చూదామంటే నా కళ్ళు మూస్తాడే
ఆ అందగాడు నా ఈడు జోడు - ఏడే...?
ఈ సందెకాడ నా చందమామ రాడే...
చుక్కల్లారా... దిక్కులు దాగి...
వాడెన్నాళ్ళకొస్తాడో...?

చరణం : కొండల్లో కోనల్లో కోయన్న ఓ కోయిలా
ఈ పూల వానల్లో ఝుమ్మన్న ఓ తుమ్మెదా
వయసంతా వలపై మనసేమో మరులై ఊగెనే
పగలంతా దిగులు రేయంతా వగలు రేగెనే
చుక్కల్లారా... దిక్కులు దాగి...
వాడెన్నాళ్ళకొస్తాడో...

పాట నెం. 2

రచన : వేటూరి

పాడినవారు : ఎస్. జానకి బృందం

పల్లవి : ఆమె : అఁ... వయసంతా ముడుపు గట్టి
వసంతా లేరుకుందాం
మామల్ని మా కేసి, బావల్ని వా కేసి,
ఆడిద్దాం ఒక ఆట...
ఓ హెూ మావ మావ మల్లెతోట
అహాఁ బావ బావ మంచిమాట

చరణం : రా... రా... నా రాజ - చెట్టుకింద రాజా...
నీ ముచ్చట్లు తీరుస్తాము, ముద్దు ముతిపాల్లో
ముంచేస్తాము

నడిచొచ్చే నల్లగొండ నీ కడుపు చల్లగుండ
ఎన్నో నెలే నీకు మావయ్యా...
దున్నపోతు యీనిందంటే దూడని కట్టేస్తాం
పచ్చగడ్డి ఫలహారం... నీకు పెట్టేస్తాం
వచ్చాడమ్మా వసంతుడు నవమన్మథుడు
మచ్చలేని చంద్రుడు, మనుషుల్లో ఇంద్రుడు
ఒకటిన్నర కాలువాడు. ఓయ్యారి నడకవాడు.
వచ్చె, వచ్చె, వచ్చె, వచ్చె, కులికి కులాసం
అఁ, వన్నెలు చిన్నెలూ ఎవ్వరికోసం...?
పెట కొంగు చాటు పెట్టి
పడుచు అందం పసుపు రాసీ...
వలపుదీరా నలుగు పెట్టి
ఆశలన్నీ హారతిస్తావా వయ్యో...
తలపులన్నీ తలకు పోస్తావా వయ్యో...

పాట నెం. 3

రచన : **వేటూరి.**

పాడినవారు : **ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జానకి.**

అతడు : కట్టుకతలు సెప్పి నేను కవ్విస్తే నవ్విస్తే.
బంగారు జాల పిచ్చుక.
మా మల్లి నవ్వాల పక పక ...
మల్లీ మల్లీ నవ్వాల పక పక ...

వచనం : అనగనగా ఒక అల్లరి పిల్లోడు.
ఒకనాడా పిల్లాణ్ణి సీమ కుట్టింది.

చరణం : సీమకుట్టి సిన్నోడు ఏడుస్తుంటే
సీమా సీమా ఎందుకు నువ్వు కుట్టావంటే
పుట్టలో వేలెడితే కుట్టనా ...
నేను కుట్టనా ... ? అయికుట్టనా అన్నది.
అది విన్న చిన్నోడు ఎక్కి ఎక్కి ఏడ్చాడు.
కుయ్యో, మొర్రో - కుయ్యో, మొర్రో
పల్నాటి పడుచుపిల్ల - కోటిపల్లి రేవుదాటి
బంగారి మామకోసం, గోంగూర చేసుకొస్తే ... అం ...

ఆమె : అఁ ... ఎన్నెలంటి నా వోడు సెందురూడా
ఎండదెబ్బ తీశాడు సెందురూడా ...
బుగ్గమీద నా వోడు సెందురూడా ...
ముద్దరేసి పోయాడు సెందురూడా ...
పోయినోడు పోకుండా సెందురూడా ...
రాత్రే నా కల్లో కొచ్చాడు.
సిన్ననాటి ముచ్చటే సిలక పచ్చన.
ఒకనాటి మాటైనా నూరేళ్ళ ముచ్చటు.

అతడు : నీలాటి రేవులో సీదల తాగం ...
సాకిరేవులో ఉతుకుడు తాళం
తదిదిన తా ... తదిదిన ... తా ...

పాట నెం. 4

రచన : వేటూరి.

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

అతడు : పంట చేలో పాలకంకి నవ్వింది.
పల్లకిలో పిల్ల ఎంకి నవ్వింది ...
పూత రెల్లు చేలు దాటే ఎన్నెల్లా ...
లేత పచ్చ కోనసీమ ఎండల్లా

బృందం : అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే.

ఆమె : శివగంగ తిరునాళ్ళలో
నెలవంక తానాలు చెయ్యాల
చిలకమ్మ పిడికిళ్ళతో ...
గోరువంక గుడి గంట కొట్టాల.

అతడు : నువ్వు కంటి సైగ చెయ్యాల
నే కొండ పిండి కొట్టాల.
మల్లి నవ్వే మల్లెపువ్వు కావాల
ఆ నవ్వుకే యీ నాపచేను పండాల
అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే.
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే.

ఆమె : గోదారి పరవళ్ళలో
మా పైరు బంగారు పండాల.
ఈ కుప్ప నూర్పిళ్ళతో,
మా ఇళ్ళు వాకిళ్ళు నిండాల

అతడు : అమ్మాడి నవ్వవే గుమ్మాడి నవ్వవే.
గుమ్మాడి పువ్వులాగ అమ్మాడి నవ్వవే.

++++++++++++++++

నటీనటులు :

చంద్రమోహన్, మోహన్‌బాబు, రవికాంత్,
కె. కె. శర్మ అప్పారావు, సూర్యచంద్రరావు,
శ్రీ రాజ్, సత్తిబాబు, జగదీష్, సీతారాం.
శ్రీదేవి, నిర్మల, హలం,
సీతాలత, నాగమణి.

★

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర : తారకరామ
నైజామ్ : శ్రీ లక్ష్మి చిత్ర
సీడెడ్ : రవీంద్ర ఫిలింస్, గూడూరు
త్రూ ద్వారకా ఫిలింస్
కర్నాటక : రామకృష్ణ ఫిలింస్,
బెంగుళూరు